## ధరణి తీసేస్తే దళారులదే రాజ్యం



మహదేవపూర్, నవంబర్ 21 : ప్రస్తుతం ఉన్న ధరణిని రద్దు చేసి పాత రెవెన్యూ విధానాన్ని తీసుకొస్తామని కాంగ్రెస్ అంటుంది. అట్ల చేస్తే రైతులకు ఇబ్బందులు తప్పవు. భూ రికార్డులు తారుమారయ్యే ప్రమాదం ఉంది. అధికారులు చేసే చిన్న పొరపాట్లకు రైతులకు ఇబ్బందయ్యేది. దాన్ని సరిచేయడానికి ఆఫీస్‌ల చూట్టూ తిరిగేది. సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాత ధరణితో భూరికార్డుల బెదడ పోయింది. అమ్మకాలు, కొనుగోళ్లు సులభమయ్యాయి. కాంగ్రెస్ ధరణి తీసేస్తే మల్ల కథ మొదటికే వత్తది. ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో గొడవలు మొదలైతయ్. చిన్న తప్పు సరి చేయాలన్నా దళారులదే రాజ్యమైతది. ధరణి ఉంటనే రైతులకు మేలు.

**- సుంకె కృష్ణమూర్తి, రైతు, మహదేవపూర్.**

## కాంగ్రెస్ మాటలు నమ్మితే పాత కథే..



మల్హర్, నవంబర్ 21 : ధరణిని తొలగిస్తామని కాంగ్రెసోళ్లు చెబుతున్నరు. రైతు వ్యతిరేక విధానాలు ఆ పార్టీ వాళ్లకు మామూలే. తెలంగాణ రాక ముందు పట్వారీ వ్యవస్థ ఉండే.. పైసల కోసం ఇష్టం వచ్చినోళ్ల పేర్ల మీద భూములు మార్చేటోళ్లు. అరిగోస పెట్టెటోళ్లు. ఇప్పుడు వాళ్లని నమ్మితే మళ్లా పాత కథే అవుతుంది. ధరణితో రైతులకు మేలు జరుగుతుంది. ఇట్లా పోయి అట్లా పని చేసుకొని వస్తున్నం. ధరణిని తొలగిస్తే మళ్లీ పాత రోజులే వస్తాయి. పహాణీల కోసం రోజుల తరబడి ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వస్తది. లంచాలు ఇవ్వాల్సి వస్తది. ఆ పార్టీని నమ్మి కష్టాలు కొని తెచ్చుకోవడం దేనికి? ఏండ్లకేండ్లు నష్టపోయినం. గందుకే మేమంతా బీఆర్ఎస్ సర్కారు వెంటే ఉంటం.

**- చెన్నూరి దేవదానం, రైతు, తాడిచర్ల, మల్హర్.**




# ఇంటింటికీ సక్షేమ ఫలాలు

- ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు
- దుబ్బపల్లి తరలింపునకు ప్రభుత్వాన్ని ఒప్పించా
- మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా
- భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి

గణపురం/రేగొండ, నవంబర్ 21 : తెలంగాణలోని ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందాయని, తిరిగి అధికారం ఇస్తే ప్రభుత్వం భావితరాలకు బంగారు బాటలు వేస్తుందని బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం రేగొండ మండల కేంద్రంతో పాటు నాగుర్లపల్లె, కనిపర్తి, రాయపల్లె, గణపురం మండలం దుబ్బపల్లిలో నిర్వహించిన ప్రచారంలో ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి పాల్గొనగా, వారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు రోడ్డుషోలు నిర్వహించారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో గడపగడపకూ ఏదో ఒక సంక్షేమ పథకం అందిందని, ప్రజలు మరోసారి ఆవకాశం ఇస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెంది, ప్రజలు ఆర్థికంగా బలపడతారన్నారు. తెలంగాణలో గెలవాల్సింది నాయకులు కాదని, ప్రజలని, అప్పుడే రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తుందన్నారు. ప్రతిపక్ష నాయకులు ఎన్నికలు వచ్చాయంటే మాయ మాటలు చెప్పి తప్పుదోవ పట్టిస్తున్నారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండి మంచి, చెడు ఆలోచించి పని చేసే వారికి అవకాశం ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ గతంలో అనేక కుంభకోణాలు చేసి ఇప్పుడు తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, అలాంటి వారికి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. నిత్యం ప్రజా సంక్షేమం కోసం పనిచేసే వారిని ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. దుబ్బపల్లి ప్రజల బాధను తన బాధగా భావించి రూ. 200 కోట్లతో గ్రామ తరలింపునకు ప్రభుత్వాన్ని ఒప్పించానని తెలిపారు. దుబ్బపల్లి గ్రామ ప్రజలు వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి గత చరిత్రను తిరగరాయాలన్నారు. తనను ఆశీర్వదిస్తే గ్రామ తరలింపును 100 శాతం పూర్తిచేసి మళ్లీ నిర్మాణం చేయడానికి సహాయ సహకారాలందిస్తానన్నారు. పాత రమణారెడ్డిని కాదని, తనను మోసం చేసిన ప్రతి ఒక్కరికీ తగిన గుణపాఠం చెప్తానని హెచ్చరించారు. కార్యక్రమాల్లో రేగొండ, గణపురం బీఆర్ఎస్ మండలాధ్యక్షులు అంకం రాజేందర్, మోతె కరుణాకర్‌రెడ్డి, రేగొండ టౌన్ అధ్యక్షుడు కోలెపాక భిక్షపతి, భూపాలపల్లి ఏఎంసీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు, చెల్పూర్ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్‌రావు, మోడెం ఉమేశ్‌గౌడ్, నడిపెల్లి విజ్జన్‌రావు, సామాల పాపిరెడ్డి, సాయిని విజయ, గండ్ర అభిలాష్‌రెడ్డి, సుజిత్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మైస సుమలత, ఐలు శ్రీధర్‌గౌడ్, మైస భిక్షపతి, నడిపెల్లి శ్రీనివాసరావు, కుసుంభ రంజిత్‌కుమార్, పూర్ణచంద్రారెడ్డి, చెన్నూరి రమాదేవీ మధూకర్, మేకల రజిత, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



రేగొండ : మాట్లాడుతున్న గండ్ర వెంకటరమణారెడ్డి



గణపురం : దుబ్బపల్లిలో ఓటు అడుగుతున్న గండ్ర



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న సాంబారి సాయి, బీఆర్ఎస్ శ్రేణులు

## ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు..

- అభివృద్ధి చేసే నాయకుడిని ఆశీర్వదించండి
- మండలంలో బీఆర్ఎస్ శ్రేణుల బైక్ ర్యాలీ

రేగొండ (గోరికొత్తపల్లి), నవంబర్ 21 : ప్రతిపక్ష నాయకుల మాటల నమ్మి మోసపోవద్దని, నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని ప్రజలు అశీర్వదించాలని ఆ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు సాంబారి సాయి అన్నారు. ప్రచారంలో భాగంగా మంగళవారం మండలం కేంద్రంతో పాటు చిన్నకోడెపాక, రాజక్కపల్లె, బాలయ్యపల్లె విజ్జయ్యపల్లె, దామరంచపల్లె, జగ్గయ్యపేట, సూల్తాన్‌పూర్, చెన్నాపురం, నిజాంపల్లె, వెంకటేశ్వర్లపల్లె, కోనరావుపేట గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు మటిక సంతోష్ ఆధ్వర్యంలో గండ్ర గెలుపు కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని గోరికొత్తపల్లి మండల కేంద్రంలో గండ్ర వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, సాంబారి సమ్మారావు ప్రారంభించారు. కార్యక్రమంలో గండ్ర అభిలాష్‌రెడ్డి, సుజిత్‌రెడ్డి, సాయిని విజయ, అంబాల చందు, పాతపెల్లి సంతోష్, చిగురుమామిడి రజిత, ఎంఏ హమీద్, గండు కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న భవేశ్ మిశ్రా

## ఎన్నికల్లో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం

**ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేశ్ మిశ్రా**

భూపాలపల్లి రూరల్, నవంబర్ 21 : ఎన్నికల ప్రక్రియలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకమని, నిబంధనల మేరకు విధులు నిర్వర్తించాలని ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఓటింగ్ ప్రారంభంలో, మాక్ పోలింగ్ నిర్వహించే విధానంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

### ర్యాండమైజేషన్ పూర్తి

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అదనపు బ్యాలెట్ యూనిట్ల మొదటి విడుత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నియోజకవర్గానికి కేటాయించిన అదనపు బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ నిర్వహించారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులు, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి ఈవీఎం గోదాం భద్రతను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి

మొగుళ్లపల్లి, నవంబర్ 21 : మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపునకు కృషి చేయాలని రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్‌రావు కోరారు. మంగళవారం మండలంలోని ములుకలపల్లిలో తెలంగాణ ఉద్యమకారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ కృషి చేశారన్నారు. అనంతరం మేదరమెట్లకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు పెండ్లి భూపతి, మంద మధు, మధూకర్, కొనుకటి అరవింద్, నారగోని నరేశ్ బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, చదువు అన్నారెడ్డి, కొడారి రమేశ్, దోమకుంట్ల రమేశ్, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమకారులతో మాట్లాడుతున్న నాగుర్ల

## సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా మణిదీప్‌రావు

గణపురం, నవంబర్ 21 : మండలంలోని చెల్పూర్, కుందూరుపల్లి, కుందయ్యపల్లి, వీరయ్యపల్లి, దుబ్బపల్లి, బొబ్బలోనిపల్లి గ్రామాల బీఆర్ఎస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా చెల్పూర్‌కు చెందిన పిన్నింటి మణిదీప్‌రావును నియమించినట్లు మండలాధ్యక్షుడు మోతె కరుణాకర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన మధుసూదన్‌రావు, లక్ష్మీ నరసింహారావు, శ్రీనివాస్, భరత్‌రెడ్డికి మణిదీప్‌రావు కృతజ్ఞతలు తెలిపారు.



కృష్ణకాలనీ : ప్రచారం చేస్తున్న గండ్ర హరీశ్‌రెడ్డి



భూపాలపల్లి రూరల్ : లక్ష్మీనగర్‌లో ప్రచారం

## వాడవాడలా బీఆర్ఎస్ ముమ్మర ప్రచారం

కృష్ణకాలనీ, నవంబర్ 21: బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ భూపాలపల్లి మున్సిపాలిటీలోని వార్డుల్లో అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం ప్రచారం నిర్వహించారు. 1వ వార్డు గడ్డిగానిపల్లి, సెగ్గంపల్లిలో చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, 12వ వార్డులో వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, 8, 27 వార్డుల్లోని జవహర్‌నగర్, హైటెక్, జయశంకర్, రెవెన్యూ కాలనీల్లో ఫ్లోర్ లీడర్ గండ్ర హరీశ్ రెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ నూనె రాజు, 2వ వార్డు ఫక్కీరుగడ్డ, 14వ వార్డు జంగేడు, 3, 4, 18,19, 30, 20, 21 వార్డుల్లోని సీఆర్ నగర్, రాజీవ్‌నగర్ కాలనీ, గాంధీనగర్, ఎల్‌బీ నగర్, రెడ్డి కాలనీ, బానోత్‌వాడ, శాంతినగర్, హనుమాన్‌నగర్‌లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, స్థానిక కౌన్సిలర్లు ఆకుదారి మమతా రాయమల్లు, పిల్లలమర్రి శారదా నారాయణ, ధార పూలమ్మ, నాగుల శిరీషా దేవేందర్‌రెడ్డి, జక్కం రవి కుమార్, మాడ కమలా లక్ష్మారెడ్డి, భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీశ్ రెడ్డి, వార్డు ఇన్‌చార్జిలు గుమ్మడి భాగ్యలక్ష్మి, బుర్ర రాజు, రడపాక రమేశ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. 5,6 వార్డుల్లోని యాదవ కాలనీ, కృష్ణకాలనీల్లో ఇన్‌చార్జి పైడిపెల్లి రమేశ్, కౌన్సిలర్ ఎడ్ల మౌనికా శ్రీనివాస్, 7వ వార్డు సీ–2 క్వార్టర్స్‌లో ఇన్‌చార్జి రత్నం సమ్మిరెడ్డి, 13వ వార్డు కాశీంపల్లిలో పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్, స్థానిక కౌన్సిలర్ మంగళపెల్లి తిరుపతి, 15, 28 వార్డుల్లోని కాకతీయకాలనీ, ఇందిరానగర్, ఎండీ క్వార్టర్స్‌లో ఇన్‌చార్జిలు బండారి రవి, బీబీ చారి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటువేయాలని కోరారు. కార్యక్రమంలో బండారి సంపూర్ణారవి, దొంగల ఐలయ్య, సింగనవేణి చిరంజీవి యాదవ్, కవ్వంపెల్లి శేఖర్, సానా సుధాకర్, విజయ్, గండి శ్రీనివాస్, పెసరు నాగరాజు, బేతు రమేశ్, రేణుకుంట్ల రాజేందర్, శ్యామ్, మధూకర్‌రెడ్డి, మేనం రాజేందర్, మామిడి పవన్ తదితరులు పాల్గొన్నారు.

### లక్ష్మీనగర్‌లో..

భూపాలపల్లి రూరల్ : బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర గెలుపును కోరుతూ భూపాలపల్లి మున్సిపాలిటీలోని 22వ వార్డు లక్ష్మీనగర్‌లో మంగళవారం నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రతులను పంపిణీ చేస్తూ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో 22వ వార్డు అధ్యక్షుడు కట్కోజుల రాజు, భాగ్యలక్ష్మి, సదానందం తదితరులు పాల్గొన్నారు.